ప్రతి అక్షరం ప్రజాహితం

RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**


ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి -01 సంచిక - 206 మంగళవారం 19 మార్చి 2024, ఎడిటర్: సీఎం. శ్రీనివాస్ , పేజీలు - 4 , వెల -03/-

# ఏపీలో కొత్త ఓటర్లకు చివరి అవకాశం..!




**ఆంధ్ర ప్రగతి/అమరావతి మార్చి18:** ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికల షెడ్యూల్ విడుదలయిన తర్వాత ఎన్నికల కమిషన్ కొత్త ఓటర్లకు మరొక అవకాశం కల్పించింది. కొత్త ఓటు నమోదుకు మరో అవకాశం ఉందని ఎన్నికల కమిషన్ పేర్కొంది.ఇదే చివరి అవకాశమని తెలిపింది. ఆంధ్రప్రదేశ్ లో మే 13వ తేదీన ఎన్నికలను జరగనున్నాయి. అయినా ఇప్పటి వరకూ ఓటు నమోదు చేయించుకోని వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని తెలిపింది.ఈ మేరకు ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు జారీ చేసింది. ఏప్రిల్ పదిహేనవ తేదీ కొత్త ఓటర్ల నమోదుకు చివరి గడువుగా నిర్ణయించింది. 18 ఏళ్ల వయసు నిండిన వారు ఎవరైనా తమ ఓటును నమోదు చేయించుకోవచ్చని పేర్కొంది. ఇప్పటి వరకూ ఓటు నమోదు చేసుకోని వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరంది.

# బిజెపి పొత్తేమో.. టిడిపి జనసేనతో... మనసంతా వైసీపీతో..!




**ఆంధ్ర ప్రగతి/అమరావతి మార్చి18:** ఏపీ రాజకీయాలు రసవత్తరంగా మారాయి. అధికార వైసీపీని ఢీ కొట్టడానికి టీడీపీ,జనసేన, బీజేపీ పార్టీలు కూటమిగా ఏర్పడ్డాయి. వచ్చే ఎన్నికల్లో జగన్ ఓటమే లక్ష్యంగా కూటమి పని చేస్తుందని నేతలు ప్రకటించారు.అయితే ఆదివారం మూడు పార్టీల ఉమ్మడి ఎన్నికల ప్రచార సభ జరిగిన సంగతి తెలిసిందే. ముఖ్య అతిథిగా హాజరైన ప్రధాని మోదీ ఎన్డీఏను ఆశీర్వదించాలని కోరారు. ఎన్డీఏ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమాన్ని, అభివృద్ధిని చెప్పే ప్రయత్నం చేశారు. అయితే జగన్ ప్రభుత్వంపై ప్రధాని మోదీ తీవ్ర విమర్శలు చేస్తారని భావించిన చంద్రబాబు, పవన్‌లకు తీవ్ర నిరాశే ఎదురైంది.వైసీపీ , కాంగ్రెస్ రెండు ఒక గూటి పక్షులే అని చెప్పిన మోదీ..ఈ రెండు పార్టీలను రాష్ట్రంలో ఒక కుటుంబానికి చెందిన వ్యక్తులే సారథులుగా ఉన్నారంటూ జగన్, షర్మిలను ఉద్దేశించి మాట్లాడారు. ఇక రాష్ట్రంలో అవినీతి పెరిగిపోయిందని..రాష్ట్రం అభివృద్ధిపథంలో నడవాలంటే కూటమిని ఆశీర్వదించాలని ప్రధాని మోదీ ఏపీ ప్రజలను కోరారు. ఇదే సమయంలో టీడీపీ అధినేత చంద్రబాబు,పవన్ కల్యాణ్

వివరాలు 2లో

## ఇంటి వద్ద ఓటింగ్ కోసం దరకాస్తుకు అవకాశం



**ఆంధ్రప్రగతి/అమరావతి మార్చ్18:** దేశ వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన విషయం తెలిసిందే. మార్చి 16 మధ్యాహ్నం 3 గంటలకు ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసినప్పటి నుంచే కోడ్ అమలులోకి వచ్చింది.జూన్ 02 వరకు ఎన్నికల కోడ్ ఉండనుంది. ఎన్నికల కోడ్ ఉన్న నేపథ్యంలో కొన్ని నియమ, నిబంధనలు పాటించాలని ఈసీ సూచించిన విషయం తెలిసిందే. రాజకీయ పార్టీలు కూడా రెచ్చగొట్టే ప్రసంగాలను చేయకూడదని.. మత విద్వేశాలు రెచ్చగొట్టొద్దని పేర్కొంది ఈసీ.తాజాగా సీఈవో వికాస్ రాజ్ మీడియాతో పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా హెూమ్ ఓటింగ్ కోసం దరఖాస్తులు తీసుకుంటున్నామని తెలిపారు. ఈసీ ఆదేశాలతో 85 ఏళ్లు నిండిన వారికి హెూమ్ ఓటింగ్ అవకాశం కల్పించనున్నట్టు తెలిపారు. మరో మూడు రోజుల్లో హెూమ్ ఓటింగ్ ప్రారంభం కానుంది. హెూమ్ ఓటింగ్ కోసం దరఖాస్తులను తీసుకుంటున్నామని తెలిపారు వికాస్ రాజ్. రూ.50వేల కంటే ఎక్కువగా తీసుకెళ్లకూడదు. ఒకవేళ రూ.50వేల కంటే ఎక్కువ తీసుకెళ్తే సరైన సరైన పత్రాలు చూపించారు.

# కడప కాంగ్రెస్ ఏంపి అభ్యర్థిగా వైయస్ షర్మిల.!



**ఆంధ్రప్రగతి/అమరావతి మార్చి18:** కడప కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల పోటీ చేయనున్నారు. కడప నుంచి పోటీ చేయాలని ఆమెపై కాంగ్రెస్ అధిష్టానం ఒత్తిడి తెచ్చింది.హస్తం పెద్దల కోరిక మేరకు ఆమె కడప ఎంపీగా పోటీ చేసే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. కాగా, ఈ నెల 25న కాంగ్రెస్ అభ్యర్థుల తొలి జాబితా విడుదల చేయనున్నారు. అటు, రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ కు పూర్వ వైభవం తెచ్చేలా షర్మిలతో పాటు ఇతర కాంగ్రెస్ సీనియర్ నేతలు వ్యూహాలు రచిస్తున్నారు. ఇటీవల తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి విశాఖలో 'న్యాయ సాధన సభ' పేరిట నిర్వహించిన సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం జగన్ పై విమర్శలు గుప్పించారు. వచ్చే ఎన్నికల్లో ఏపీ ప్రజలు షర్మిలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. కాగా, త్వరలోనే తొలి జాబితా విడుదల చేయనున్న నేపథ్యంలో ప్రచారం మరింత ముమ్మరం చేసేలా

వివరాలు 2లో


# మేమంతా సిద్ధం పేరుతో సీఎం జగన్ బస్సు యాత్ర..!



**ఆంధ్ర ప్రగతి/అమరావతి మార్చి 18 :** 'సిద్ధం' అంటూ భారీ బహిరంగ సభలు నిర్వహించిన సీఎం జగన్.. ఇక నేరుగా ప్రచారంలోకి దిగనున్నారు. ఇటీవల రాష్ట్రంలోని 175 అసెంబ్లీ, 24 ఎంపీ స్థానాలకు వైసీపీ అభ్యర్థులను ప్రకటించింది.ఎన్నికల షెడ్యూల్ కూడా విడుదల కావడంతో ఇక ప్రచారానికి సిద్ధమయ్యారు సీఎం జగన్. 'మేమంతా సిద్ధం' పేరుతో సీఎం జగన్ రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్ర చేయనున్నారు. ఈ నెల 27 నుంచి సీఎం జగన్ ఎన్నికల ప్రచారం ప్రారంభించనున్నారు. దాదాపు 20 రోజులపాటు బస్సు యాత్ర కొనసాగనుంది. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలు కవర్ అయ్యేలా బస్సు యాత్ర కొనసాగనుందని వైసీపీ వర్గాలు తెలిపాయి. ఇచ్ఛాపురం నుంచి ఇడుపులపాయ వరకు సుమారు 20 రోజుల పాటు బస్సు యాత్ర కొనసాగనుంది. బస్సు యాత్రంలో ప్రతీ రోజూ ఒక బహిరంగ సభ నిర్వహించాలని వైసీపీ నిర్ణయించింది. తొలి విడతలో బస్సు యాత్ర, అనంతరం ఎన్నికల ప్రచార సభలు నిర్వహించనున్నట్లు వైసీపీ ప్రకటించింది.ప్రాంతాల వారీగా సిద్ధం పేరుతో భారీ సభలు నిర్వహించిన వైసీపీ...అసెంబ్లీ, పార్లమెంటు నియోజకవర్గాల్లో ప్రచారానికి మేమంతా సిద్ధం పేరుతో బస్సు యాత్రలు నిర్వహించనుంది. సీఎం జగన్ బస్సు యాత్ర, ప్రచార సభల వివరాలను వైసీపీ రేపు విడుదల చేయనుంది. 20 రోజుల పాటు కొనసాగే బస్సు యాత్రలో దాదాపు 25 సభల్లో సీఎం జగన్ పాల్గొంటారని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. ఏప్రిల్ రెండో వారంలో నుంచి ఎన్నికల బహిరంగ సభల్లో సీఎం జగన్ పాల్గొంటారని తెలుస్తోంది. వైసీపీ ఎన్నికల ప్రచార

వివరాలు 2లో

# జనసేన పార్టీ ప్రచార కార్యక్రమాలకు చరణ్...



**ఆంధ్రప్రగతి/అమరావతి మార్చి18:** సినిమా ఇండస్ట్రీలో పనీ చేసినటువంటి ఎంతోమంది సెలబ్రిటీలు అనంతరం రాజకీయాలలోకి అడుగుపెట్టి రాజకీయాలలో కూడా మంచి సక్సెస్ సాధించిన సంగతి మనకు తెలిసిందే.ఇలా పలువురు రాజకీయ నాయకులు రాజకీయాలలో ఎంతో గొప్ప స్థాయికి చేరుకున్నారు. ఇక ప్రస్తుతం ఇండస్ట్రీలో స్టార్ హీరోలుగా కొనసాగుతున్నటువంటి వారు కూడా రాజకీయాలలోకి వచ్చి తమ రాజకీయ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. ఇకపోతే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మాత్రం పట్టు వదలను విక్రమార్కుడు లాగా ఎన్ని అవమానాలు ఎదురైనా ఈయన మాత్రం ఎన్నికలలో పోటీ చేస్తూనే వస్తున్నారు.2014వ సంవత్సరంలో ఈయన తన పార్టీని మొదలుపెట్టారు. ఇక 2019 ఎన్నికలలో ఈయన రెండు నియోజకవర్గాల నుంచి నిలబడి ఓటమి పాలయ్యారు. ఇక ఈసారి కూడా పిఠాపురం నుంచి ఎన్నికల బరిలోకి దిగబోతున్న సంగతి మనకు తెలిసిందే అయితే ఈ ఎన్నికలలో పొత్తులో భాగంగా పవన్ కళ్యాణ్ ఎన్నికల బరిలోకి

వివరాలు 2లో

# గ్రూప్-1 మెయిన్స్ రద్దుపై హైకోర్టులో అప్పీల్

## - అత్యవసర విచారణకు ఆమోదం




**ఆంధ్రప్రగతి/అమరావతి,మార్చి18:** 2018 గ్రూప్-1 మెయిన్స్ రద్దును సవాల్ చేస్తూ హైకోర్టులో ఏపీ ప్రభుత్వం, ఏపీపీఎస్సీ అప్పీల్ చేశాయి. ఇటీవలే సింగిల్ జడ్జి గ్రూప్-1 మెయిన్స్ పరీక్షను రద్దు చేస్తూ తీర్పునిచ్చాయి. అయితే ఈ అప్పీల్ ను స్వీకరించిన హైకోర్టు అత్యవసర విచారణ కింద దీన్ని విచారించనున్నట్లు తెలిపింది. ఏపీ ప్రభుత్వం, ఏపీపీఎస్సీ చేసిన అప్పీల్ పై మంగళవారం విచారణ జరుపుతామని ఏపీ ధర్మాసనం స్పష్టం చేసింది. 2018 నాటి గ్రూప్-1 నోటిఫికేషన్ (27/2018)ను ఏపీ హైకోర్టు ఇటీవలే రద్దు చేసింది. ఇరువైపులా వాదనలు విన్న ఉన్నత న్యాయస్థానం.. ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలో జవాబుపత్రాల మూల్యాంకనం సరిగ్గా జరగలేదని తేల్చిచెప్పింది. రెండోసారి, మూడోసారి ఏపీపీఎస్సీ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మూల్యాంకనంలో కూడా అవకతవకలు ఉన్నట్లు ధర్మాసనం గుర్తించింది. ఈ రెండూ పేపర్ల మూల్యాంకనంలో సరైన పద్ధతులు అనుసరించిన చట్టవిరుద్ధమని చెప్తూ.. 2022 మే 26న ఏపీపీఎస్సీ జారీ చేసిన జాబితాను రద్దు చేసింది. తాజాగా నిబంధనలకు అనుగుణంగా

వివరాలు 4లో

# జనసేన పార్టీ ప్రచార కార్యక్రమాలకు చరణ్...

(మొదటి పేజీ తరువాయి)

దిగబోతున్నారు. ఇక పవన్ కళ్యాణ్ తరపున మెగా హీరోలు కూడా ప్రచార కార్యక్రమాలకు వస్తారు అన్న వార్తలు కూడా వైరల్ అవుతున్నాయి. అయితే గతంలో జనసేన పార్టీ గురించి మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తేజ్ ను ప్రశ్నించగా ఆయన చేసినటువంటి కామెంట్స్ ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. జనసేన పార్టీ తరఫున ప్రచారం చేసే అవకాశాలు ఉన్నాయా అనే ప్రశ్న రాంచరణ్ కు ఎదురయింది. ఈ ప్రశ్నకు ఈయన సమాధానం చెబుతూ జనసేన పార్టీ కోసం ఏం చేయడానికి అయినా ముందుగా ఉంటాము ఎందుకంటే అక్కడ ఉన్నది బాబాయి అంటూ చరణ్ తెలిపారు. మరి బాబాయ్ గెలుపు కోసం పోటీ చేస్తారా అనే ప్రశ్న ఎదురు కావడంతో తాము జనసేన పార్టీ కోసం పార్టీ గెలుపు కోసం ఏం చేయడానికి అయినా ముందుగా ఉంటామని తెలిపారు. అయితే వాళ్లు ఇలా చేయండి అని చెబితే చాలు చేయడానికి సిద్ధమేనని చరణ్ తెలిపారు. ఇక బాబాయ్ కి ఏదైనా అవసరమైతే ఏమాత్రం మొహమాటం లేకుండా చెప్పేస్తారని, ఫోన్ల ద్వారా కూడా తనకు ఫలానా అవసరం అంటూ తనకు కావలసిన పనులన్నీ చకచగా జరిగిపోయేలా చూస్తూ ఉంటారని చరణ్ తెలిపారు. ఇకపోతే ఈ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా భావించినటువంటి పవన్ కళ్యాణ్ ఒక్కసారిగా మెగా హీరోలను రంగంలోకి దింపితే వార్ వన్ సైడేనని అభిమానులు కూడా భావిస్తున్నారు. చూడాలి మరి ఈసారైనా ఎన్నికల బరిలోకి మెగా హీరోలు ఎంట్రీ ఇస్తారా లేకుంటే పవన్ ఒకరే ఎన్నికల బరిలోకి దిగి పోరాటం చేస్తారా అనేది తెలియాల్సి ఉంది.

# రాష్ట్రాన్ని మోడీకి తాకట్టు పెట్టాలనుకుంటున్నారు

**- చంద్రబాబు- పవన్ కళ్యాణ్ కలిసి చేస్తున్న పని**

**- రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్**



**ఆంధ్రప్రగతి/అమరావతి,మార్చి18:** ప్రజాగళం సభలో చంద్రబాబు ప్రత్యేక హెూదా గురించి ఎందుకు అడగలేదని రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్ ప్రశ్నించారు. చిలకలూరిపేటలో జరిగిన టీడీపీ- బీజేపీ- జనసేన ఉమ్మడి సభ ఫ్లాప్ అయిందని ఆరోపించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సభలో మైకులు పని చేయలేదు.. పరిస్థితులు, దేవుడు వారి పక్షాన లేదని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీరని అన్యాయం చేసింది భారతీయ జనతా పార్టీ.. ఈ పార్టీతో టీడీపీ %--% జనసేన కలయికలు అక్రమ కలయిక అంటూ ఎంపీ మార్గాని భరత్ రామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.గతంలో చంద్రబాబు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని చాలా అనరాని మాటలు అన్నారు అనే విషయాన్ని ఎంపీ మార్గాని భరత్ రామ్ గుర్తు చేశారు. ఇప్పుడు చంద్రబాబు- పవన్ కళ్యాణ్ లు కలిసి రాష్ట్రాన్ని నరేంద్ర మోడీకి తాకట్టు పెట్టాలని అనుకుంటున్నారని విమర్శలు గుప్పించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఏం సహాయం చేశారని ఎన్డీఏలో కలుస్తున్నారని ఆయన ప్రశ్నించారు. విలువలు, విశ్వసనీయత అనే పదాలు చంద్రబాబు జీవితంలో తెలుసుకోలేరు.. పవన్ కళ్యాణ్- చంద్రబాబులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోసం ఆలోచించే వ్యక్తులు కాదు.. పార్లమెంట్లో పాస్ అయిన బిల్లులకు కూడా ఈ రోజుకి అతి గతి లేదని, విభజన హామీలను ఇంకా అమలు చేయలేదని విమర్శించారు. మోసం చేయడం అనేది చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అంటూ రాజమండ్రి వైసీపీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ఆరోపించారు.

# త్వరలో ప్రజల్లోకి చంద్రబాబు

**- ప్రజాగళం పేరుతో విస్తృత పర్యటనలు**

**- అభ్యర్థుల పేర్ల ప్రకటన తర్వాత ప్రజల్లోకి..**

**- రోడ్ మ్యాప్ ను సిద్ధం చేస్తోన్న టీడీపీ**



**ఆంధ్రప్రగతి/అమరావతి,మార్చి18:** టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు త్వరలో ప్రజల్లోకి వెళ్ళనున్నారు. ప్రజా గళం పేరుతో ప్రజల్లోకి విస్తృత పర్యటనలు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొన్న సభకు పెట్టిన పేరుతోనే ప్రజల్లోకి టీడీపీ అధినేత వెళ్లనున్నారు. ఎన్డీఏ కూటమిని ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లాలంటే ప్రజా గళం పేరే సరైందని చంద్రబాబు భావించారు. ఒకట్రెండు రోజుల్లో ఎంపీ అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉంది. అలాగే, పెండింగులో ఉన్న 16 అసెంబ్లీ స్థానాల పైనా ఆయన తీవ్రంగా కసరత్తు చేస్తున్నారు. ఇక, ఎంపీ అభ్యర్థులతో పాటు మిగిలిన అసెంబ్లీ అభ్యర్థుల పేర్ల ప్రకటన తర్వాత ప్రజల్లోకి చంద్రబాబు వెళ్లనున్నారు. చంద్రబాబు చేపట్టే ప్రజా గళం రోడ్ మ్యాప్ ను టీడీపీ సిద్ధం చేస్తోంది. ఇక, ప్రజల గుండె చప్పుడు బలంగా వినిపించడానికే మూడు పార్టీలు జట్టు కట్టాయని చంద్రబాబు అన్నారు. రాబోయే ఎన్నికల్లో మీరు ఇచ్చే తీర్పు రాష్ట్ర భవిష్యత్‌ను నిర్ణయిస్తుందని పేర్కొన్నారు. మా జెండాలు వేరే కావొచ్చు.. మా అజెండా మాత్రం ఒక్కటే అని ఆయన చెప్పుకొచ్చారు. మోడీ ఒక వ్యక్తి కాదు.. భారతదేశాన్ని విశ్వగురుగా మారుస్తున్న ఒక శక్తి అని చెప్పారు. మోడీ అంటే దేశ ఆత్మ గౌరవం, ఆత్మ విశ్వాసం.. ప్రపంచం మెచ్చిన మేటి నాయకుడు అని టీడీపీ అధినేత తెలిపారు. ప్రధాన మంత్రి అన్నయోజన, ఆవాస్ యోజన, ఉజ్వల యోజన, కిసాన్ సమ్మాన్ నిధి, జల్ జీవన్ మిషన్ లాంటి పథకాలతో సంక్షేమానికి మోడీ కొత్త నిర్వచనం ఇచ్చారు అంటూ చంద్రబాబు అన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌లో భారీగా తగ్గిన చికెన్ ధరలు

**- రూ.80 నుంచి రూ.100పైన తగ్గిన ధరలు**

**ఆంధ్రప్రగతి/అమరావతి,మార్చి18:** కొండెక్కిన కోడి ధరలు దిగివస్తున్నాయి. దీంతో మాంసాహార ప్రియులు ఖుషీ అవుతున్నారు. నిన్న ఆదివారం ఆంధ్రప్రదేశ్‌లో చికెన్ స్కిన్‌లెస్ కిలో రూ.200 నుంచి 220 ధర పలికింది. వారం రోజుల క్రితం వరకు మార్కెట్ లో కిలో చికెన్ రూ.280 నుంచి రూ.310 ధర పలకగా క్రమేపీ ధరలు తగ్గుతూ వచ్చాయి. సుమారు రూ.80 నుంచి రూ.100 ధర తగ్గడంపై నాన్వెజ్ ప్రియుల ఆనందానికి అవధుల్లేవు. రాష్ట్రంలో కోళ్ళ లభ్యత పెరగడమే ధరలు తగ్గుదలకు కారణంగా వ్యాపారులు చెబుతున్నారు. ఎండలు ముదిరితే కోళ్ళు మృత్యువాత పడతాయని అప్పుడు ధరలు మరింత పెరిగే అవకాశం ఉంటుందని వ్యాపారులు పేర్కొంటున్నారు. నెల్లూరు నవల్లాలో బర్ద్ పూర్తి ప్రభావం కారణంగా కోళ్ళు మృత్యువాత పడటంతో ఒక్కసారిగా ధరలు పెరిగాయి. కోళ్ళతో పాటే గుడ్డు ధరలు స్వల్పంగా తగ్గుముఖం పట్టాయి. గతనెల్లో రూ.7 పలికిన గుడ్డు ధర ప్రస్తుతం రిటైల్ మార్కెట్లో రూ.6 నుంచి రూ.6.50 ధర పలుకుతోంది. హెూల్సేల్ మార్కెట్లో రూ.5 నుంచి రూ.5.50 ధర పలుకుతోంది. బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్ గత నెల్లో చికెన్ ధరలు భగ్గుమన్నాయి. కేజీ రూ.300 ధర దాటేయడంతో మాంసాహార ప్రియులపై అదనపు భారం పడింది. బర్డ్ ఫ్లూ కారణంగా పెద్ద సంఖ్యలో కోళ్ళు మృత్యువాత పడటం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల నుంచి కోళ్ళ సరఫరాను నిలిపివేయడం తదితర కారణాలతో చికెన్ ధరలు పెరిగాయి. కోళ్ళ ఉత్పత్తి తగ్గడం ధరల పెరుగుదలకు కారణం అయిందన్న వాదనలు వినిపించాయి.చికెన్ కేజీ రూ.300 దాటేయడంతో కొనుగోళ్ళపై ఆ ప్రభావం స్పష్టంగా కనిపించింది. కార్తీక మాసంలో మాంసం ధరలు భారీగా పడిపోయాయి. అప్పట్లో కేజీ చికెన్ రూ.130 నుంచి రూ.140కు విక్రయించారు. దీంతో పౌల్ట్రీ నిర్వాహకులు భారీగా నష్టాన్ని చవిచూడాల్సి వచ్చింది. కోళ్ళ పెంపకాన్ని తగ్గించారు. ఇటీవల బర్డ్ ఫ్లూ సోకి కోళ్ళు మృత్యువాత పడ్డాయి, దీంతో ధరలకు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. ఇప్పట్లో దరలు తగ్గే అవకాశం లేదనుకుని ఉన్న తరుణంలో అనూహ్యంగా ధరలు తగ్గడంపై నాన్వెజ్ ప్రియులు ఖుషీ అవుతున్నారు. ఎన్నికల ప్రచారం ఊపందుకోవడంతో ప్రధాన రాజకీయ పక్షాల అభ్యర్థులు ము మ్మరంగా ప్రచా రాలు నిర్వహిస్తున్నారు. దీంతో పసందైన రాజకీయ విందులు ఏర్పాటు చేస్తున్నారు. ఈ విందుల్లో ముక్క లేనిదే ముద్ద దిగని పరిస్థితి కాబట్టి చికెన్ కు మంచి డిమాండ్ పెరిగింది. ఈ తరుణంలో ధరలు తగ్గుముఖం పట్టడం రాజకీయ నాయకు లకు కొంతమేర ఖర్చు కలిసొచ్చినట్లైంది.



## అంతరిక్షంలో భారత్ స్పేస్‌స్టేషన్

**- స్పేస్ స్టేషన్ నిర్మించేందుకు ప్రణాళిక సిద్ధం**

**- కీలక నిర్ణయం దిశగా ఇస్రో**

**ఆంధ్రప్రగతి/నెల్లూరు,మార్చి18:** ఇస్రో ఈ పేరు తెలియని భారతీయుడు బహుశా ఉండడేమో.. ఒక్క భారతీయుడు ఏంటి ప్రపంచ దేశాల్లో ఇప్పుడు అంతరిక్ష పరిశోధనా కేంద్రం ఇస్రో అంటే ఒక బ్రాండ్. చంద్రయాన్ సక్సెస్‌తో ప్రపంచ దేశాలు ఒక్కసారిగా భారత్ వైపు చూసేలా చేశారు భారత శాస్త్ర వేత్తలు.అదే విజయం కొనసాగించేందుకు పక్కా ప్లానింగ్‌తో ముందుకు వెళ్తూ సక్సెస్ రేట్‌లో ప్రపంచ దేశాల్లో మొదటి స్థానంకి వచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. 2047 నాటికి అంతరిక్షంలో స్పేస్ స్టేషన్ నిర్మించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు ఇస్రో శాస్త్ర వేత్తలు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో 2047వ సంవత్సరం నాటికి అంతరిక్షంలో స్పేస్ స్టేషన్ నిర్మించేందుకు సన్నాహాలు సిద్ధం చేస్తోంది. అలాగే ఉమ్మడి నెల్లూరు జిల్లా శ్రీవారి కోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ షార్‌లో నూతనంగా మూడవ లాంచ్ పాడ్ నిర్మించండానికి స్థల సేకరణ ఏర్పాట్లలో ఇస్రో ఇప్పటికే నిమగ్నమైంది. దీంతో పాటుగా సరికొత్త రాకెట్ లాంచింగ్ వెహికల్ న్యూ జనరేషన్ రాకెట్ లాంచింగ్ వెహికల్ ఎన్‌జీఆర్‌ఎల్‌వి 2035 నాటికి సిద్ధమయ్యే విధంగా ఇస్రోకు కేంద్రం బడ్జెట్ ప్రవేశపెట్టింది.అందులో భాగంగానే 2028 న్యూ జనరేషన్ లాంచ్ వెహికల్ మొదటి టెస్ట్ వెహికల్‌ను తాత్కాలిక ప్రయోగంగా ప్రయోగించనున్నారు. 2035 %--% 47 సంవత్సరం నాటికి ఎన్‌జీఆర్‌ఎల్‌వి లాంచ్ వెహికల్‌ను పూర్తిస్థాయిలో సిద్ధం చేసి ఇస్రోకి అంకితం చేసేందుకు సిద్ధంగా ఉన్నారు ఇక్కడి శాస్త్రవేత్తలు. అయితే ఇస్రోకు ఈ ఎన్‌జీఆర్‌ఎల్‌వి న్యూ జనరేషన్ లాంచ్ వెహికల్ ఒక వరంగా మారనుంది. ఈ న్యూ జనరేషన్ లాంచింగ్ వెహికల్ డిసైన్ తయారు చేసే దానిపై ఇస్రోలో పనిచేస్తున్న పిఎస్‌ఎల్వీ, జిఎస్‌ఎల్వి, ఎల్‌ఎంవీ-3 రాకెట్ వెహికల్స్‌లో నైపుణ్యం కలిగిన పదిమంది శాస్త్ర వేత్తలను న్యూ జనరేషన్ లాంచ్ వెహికల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శివకుమార్ కు సహాయ సహకారాలు అందించనున్నారు. ఈ న్యూ జనరేషన్ లాంచ్ వెహికల్ కనుక ఇస్రోకు సిద్ధమైతే సుమారు 10 టన్నుల బరువు కలిగినటువంటి ఉపగ్రహాలను సైతం (జిటిఓ) %+టూ% జియో ట్రాన్స్ఫర్ ఆర్బిట్ కక్షలోకి సునాయాసనంగా ఉపగ్రహాలను సైతం ప్రవేశపెట్టగలిగే సత్తా ఇస్రోకి సొంతం కానుంది. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో 1975 ఏప్రిల్ 19న ఆర్యభట్ట అనే సాటిలైట్?తో ప్రస్థానం మొదలుపెట్టి నేటికి వందల కొద్ది ఉపగ్రహాలను నింగికి పంపి ప్రపంచ దేశాల దేశాలకు దీటుగా నిలబడింది. అందులో ప్రధానమైన ఉపగ్రహాలు అంగారక, సూర్య, చంద్ర గ్రహాలపైకి ఉపగ్రహాలను పంపి అక్కడ ప్రయోగాలు చేపట్టి ప్రపంచ దేశాలకు ఇస్రో సత్తా చాటింది. సూర్య గ్రహంపైకి ఆదిత్య-%వా%1 ఉపగ్రహాన్ని పంపి చరిత్ర సృష్టించింది. అదేవిధంగా చంద్రయాన్ వన్, చంద్రయాన్ టు ఉపగ్రహాలతో చంద్రునిపై అడుగులు పెట్టి చంద్రునిపై పరిశోధనలు చేసి ప్రపంచ రికార్డును కైవసం చేసుకుంది. అంతే కాకుండా మంగళయాన్ పేరుతో అంగారక గ్రహంపై కూడా ఉపగ్రహాలను పంపి ఇస్రో తన సత్తా చాటుకుని ప్రపంచ దేశాలు సైతం ఇస్రో వైపు చూసేలా ప్రయోగాలు చేపట్టింది. ఈ నేపథ్యంలోనే 2047వ సంవత్సరాన్ని టార్గెట్?గా ఉంచుకొని ఇస్రో మరెన్నో దేశాభివృద్ధికి ఉపయోగపడే విధంగా రాకెట్ ప్రయోగాలకు సన్నాహాలు చేపడుతుంది. అందులో భాగంగానే అంతరిక్షంలో స్పేస్ స్టేషన్ ఏర్పాటు, న్యూ జనరేషన్ లాంచ్ వెహికల్ కొరకు శ్రీహరికోటలో మూడవ లాంచ్ ప్యాడ్ నిర్మాణం చేపట్టడం వీటికి నిదర్శనం.

## బిజెపి పొత్తేమో.. టిడిపి జనసేనతో... మనసంతా వైసీపీతో..!

(మొదటి పేజీ తరువాయి)

నాయకత్వాల గురించి మోదీ ఎలాంటి ప్రకటన చేయలేదు. దీంతో టీడీపీ, జనసేన శ్రేణులు తీవ్ర నిరాశలో కురుకుపోయారు.అయితే ప్రధాని మోదీ వైసీపీ సర్కార్ పెద్దగా విమర్శలు చేయడానికి అనేక కారణాలున్నట్లు తెలుస్తోంది. మోదీతో జగన్‌కు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. పార్టీలకు అతీతంగా జగన్‌తో మోదీ మైత్రిని కొనసాగించిన పరిస్థితి. అయితే ఎన్డీఏలో చేరడానికి వైసీపీకు పలుమార్లు ఆఫర్ ఇచ్చినప్పటికీ .. దాన్ని జగన్ సున్నితంగా తిరస్కరించారు. ఇదే సమయంలో చంద్రబాబు బీజేపీతో పొత్తు కోసం ప్రయత్నించడం , దీనికి పవన్ కల్యాణ్ రాయబారం నడపటంతో, టీడీపీ ఎన్డీఏలో చేరేలా చేసిన ప్రయత్నాలు విజయవంతం అయ్యాయి.ఇదిలా ఉంటే జగన్ ప్రభుత్వంపై ప్రధాని మోదీ పెద్దగా విమర్శలు చేయకపోవడం వెనుక రాజకీయ కారణాలు ఉన్నాయనే సమాచారం అందుతుంది. ఇప్పటి వరకు వెలువడిన మెజార్టీ సర్వేలు వైసీపీనే తిరిగి అధికారంలోకి వస్తాయని ప్రకటించాయి. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం.. కేంద్ర నిఘా సంస్థలు ఇచ్చిన నివేదికలో సైతం వైసీపీనే గెలిచే అవకాశాలు ఉన్నాయని తేలడంతోనే ..జగన్ సర్కార్ మీద మోదీ విమర్శలు చేసే సాహసం చేయలేదని తెలుస్తోంది.దీనికి తోడు రాజ్యసభలో బీజేపీకి సరైన మద్దతు లేకపోవడం..ఇదే సమయంలో వైసీపీకి పూర్తి స్థాయిలో రాజ్యసభ సభ్యుల బలం ఉండటం కూడా మోదీ వైసీపీపై విమర్శలకు చేయకపోవడానికి కారణంగా తెలుస్తోంది. ఈ కారణంగానే జగన్‌పై మోదీ విమర్శలు చేయలేదని టీడీపీ , జనసేన నేతలు సైతం అభిప్రాయపడుతున్నారు. ఎన్నికల ప్రచారంలోనైనా జగన్ టార్గెట్‌గా బీజేపీ నేతలు విమర్శలు చేయాలని టీడీపీ , జనసేన శ్రేణులు కోరుకుంటున్నాయి.టీడీపీ , జనసేన కోరుకుంటున్నట్టుగా వచ్చే సభల్లోనైనా బీజేపీ నాయకులు జగన్ సర్కార్ మీద విమర్శలు చేస్తారేమో చూడాలి.

## కడప కాంగ్రేస్ ఏంపి అభ్యర్థిగా వైయస్ షర్మిల.!

(మొదటి పేజీ తరువాయి)

షర్మిల నేతలు, పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తున్నారు.కాగా, పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన 'ప్రజాగళం' సభపై షర్మిల ట్విట్టర్ వేదికగా తీవ్ర విమర్శలు గుప్పించారు. అటు చంద్రబాబును, ఇటు జగన్ ను 2 పంజరాల్లో పెట్టుకుని ఆడిస్తోన్న రింగ్ మాస్టర్ బీజేపీ అంటూ మండిపడ్డారు. పదేళ్ల రాష్ట్ర వినాశనంలో ముఖ్య పాత్ర పోషించిన పార్టీ బీజేపీ, ఎన్డీఏ ప్రభుత్వం అంటూ ఆమె నిప్పులు చెరిగారు. 'కాంగ్రెస్, వైసీపీ ఒకటే అని ప్రధాని మోదీ కూతలా? ఐదేళ్లుగా జగన్ తో అంటకాగిందెవరు. వైసీపీ నేతల అరాచకాలను అడ్డుకోకుండా, ఎదురు వారికి అడ్డగోలు సహాయ సహకారాలు అందించింది బీజేపీ. ఇంకా నాశనం చేసుకోండి, ఇంకా అప్పుతెచ్చుకోండి అంటూ తెరచాటు స్నేహం నడిపింది ఎవరో,? దత్తపుత్రుడు అన్నది ఎవరినో.?' అంటూ సెటైర్లు వేశారు.కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన ప్రతి బిల్లుకు సిగ్గువిడిచి సపోర్ట్ చేసింది జగన్ రెడ్డి సర్కారు అని షర్మిల ధ్వజమెత్తారు. ప్రధాని మోదీ మిత్రులు అదానీ, అంబానీలకు రాష్ట్రంలో ఆస్తులు కట్టపెట్టి, వారికీ రాజ్యసభ సీట్లు ఇచ్చింది జగన్ సర్కారు అని ఆరోపించారు. ఇది వీరి స్నేహం, విడదీయరాని బంధం అంటూ జగన్ పై సెటైర్లు వేశారు. 'హామీలు ఇచ్చింది కాంగ్రెస్, వాటిని తుంగలో తొక్కింది బీజేపీ, టీడీపీ, వైసీపీ. ఇప్పుడు ఆ అసమర్థత, మోసాలను కప్పిపెట్టాలని కాంగ్రస్ మీద పసలేని దాడులు చేస్తున్నారు. అంటే కాంగ్రెస్కు మీరు భయపడుతున్నారా.?' అని బీజేపీని వైఎస్ షర్మిల నిలదీశారు.

## మేమంతా సిద్ధం పేరుతో సీఎం జగన్ బస్సు యాత్ర..!

(మొదటి పేజీ తరువాయి)

కార్యాచరణపై పార్టీ రీజనల్ కోఆర్డినేటర్లతో సోమవారం మధ్యాహ్నం సీఎం జగన్ భేటీ కానున్నారు. జిల్లాలు, నియోజకవర్గాల వారీగా సీఎం జగన్ పర్యటనలపై పార్టీ శ్రేణులతో చర్చించనున్నారు. ఎన్నికల ప్రచార పర్యటన రూట్ మ్యాప్, సభల నిర్వహణపై చర్చించనున్నారు.సిద్ధం చివరి సభలో మేనిఫెస్టో విడుదల చేస్తామని వైసీపీ ప్రకటించినా... వాయిదా పడింది. అయితే మేనిఫెస్టో రూపకల్పన తుదిదశకు చేరుకుందని, త్వరలో ప్రకటిస్తామని వైసీపీ వర్గాలు తెలిపాయి. ఏపీలో పోలింగ్‌కు ఇంకా 55 రోజులు ఉండడంతో వీలైనంత తగా ప్రచారం చేయాలని సీఎం జగన్..పార్టీ శ్రేణులు, నేతలను ఆదేశించారు. దాదాపు ప్రతి నియోజకవర్గంలో తన పర్యటన ఉండేలా కార్యక్రమాలు ప్లాన్ చేయాలని సూచించారు. గత ఏదేళ్లలో జరిగిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని, సంక్షేమ పథకాలతో పొందిన లబ్దిని ప్రజలకు వివరించాలని సీఎం జగన్ అంటున్నారు. ఏపీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఏప్రిల్ 18 నుంచి ఎన్నికల ప్రక్రియ మొదలుకానుంది. మే 13న పోలింగ్, జూన్ 4న కౌంటింగ్ నిర్వహించనున్నారు. దీంతో రాజకీయ పార్టీలు ప్రచారానికి సిద్ధమయ్యాయి. ఇప్పటికే టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రధాని మోదీతో ప్రజాగళం సభ నిర్వహించాయి. వైసీపీ కూడా ఇప్పుడు మేమంతా సిద్ధం అంటూ ఎన్నికల ప్రచార రంగంలో దిగబోతుంది.

## జిల్లా ఎస్పీని కలిసిన డీఎఫ్ఓ పి. శివశంకర్ రెడ్డి



**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 18:** సాధారణ బదిలీలో భాగంగా కర్నూలు జిల్లాలో డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ గా విధులు నిర్వహిన్న పి. శివశంకర్ రెడ్డి నంద్యాల జిల్లా డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ గా బదిలీ అయిన సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి ని జిల్లా పోలీస్ కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

## అహోబిలంలో బ్రహ్మోత్సవాలలో నంద్యాల మార్కెట్ ప్రసాద్



**ఆంధ్ర ప్రగతి/అహోబిలం మార్చి18:** నంద్యాల జిల్లా ఆళ్లగడ్డమండలం అహోబిలం యందు లక్ష్మినరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు సోమవారం యోగానంద గరుడ విమానం పైన తిరుమాడ వీధులలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ జ్వాలా నరసింహ స్వామిశ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు.. ఎగువ అహోబిలం లో జరుగుతున్నాయి. అహోబిలం బ్రహ్మోత్సవాలకు మార్కెట్ ప్రసాద్ ప్రతి సంవత్సరం కూరగాయల వితరణ చేస్తున్నారు. అలాగే ఈ సంవత్సరం కూడా కూరగాయలు వితరణ చేసిన మార్కెట్ ప్రసాద్. ఈ కార్యక్రమంలో వేద పండితులు నంద్యాల మార్కెట్ ప్రసాద్. భక్తులు. పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహస్వామి గ్రామోత్సవంలో అభిరుచి మధు





**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 18:**నంద్యాల పట్టణంలోని మూల సాగరంలో బిజెపి కన్వీనర్ అభిరుచి మధు శ్రీ లక్ష్మీనరసింహస్వామి గ్రామోత్సవంలో పాల్గొన్నారు. వారికి గ్రామ నాయకులు, ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అభిరుచి మధు మాట్లాడుతూ.. పారువేట ఉత్సవాల అనంతరం మూలసాగరం గ్రామస్తులు అహోబిల లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి బయలుదేరటం అనాదిగా వస్తున్న ఆచారమని తెలిపారు. ఎడ్లబండ్ల మీద గ్రామస్తులు వెళ్ళటం, అక్కడ అన్నదానాన్ని నిర్వహించటం అనాదిగా వస్తుందన్నారు.

## ఇప్పుడు అధికారంలో ఉన్నాం..

**- రేపు కూడా మేమే రాబోతున్నాం**

**- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విశ్వాసం**

**ఆంధ్ర ప్రగతి/అమరావతి,మార్చి18:** మనం ఇప్పుడు అధికారంలో ఉన్నాం.. రేపు కూడా అధికారంలోకి రాబోతున్నాం అని విశ్వాసం వ్యక్తం చేశారు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి.. తిరుపతి జిల్లా పర్యటనలో భాగంగా మీడియాతో మాట్లాడిన ఆయన.. ప్రతి నియోజకవర్గంలో చిన్న చిన్న సమస్యలు ఉంటాయి. ఎన్ని ఇబ్బందులు ఉన్నా, కలిసిమెలిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గెలిపించి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు.. అయితే, ముఖ్యమంత్రి కావాలంటే ఎమ్మెల్యేల సంఖ్యాబలం కావాలి.. కావున అందరూ కష్టపడి పనిచేయాలి.. వైసీపీ అభ్యర్థులు అంతా విజయం సాధించేలా పనిచేయాలని కోరారు.. మనం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి, మళ్లీ ఓటు అడిగే విధంగా సీఎం వైఎస్ జగన్ చేశారు. ఇప్పుడు అభ్యర్థులు ఖారారయ్యారు కాబట్టి.. అందరినీ కలుపుకొని నేతలు ముందుకు పోవాలని సూచించారు.

# ప్రభుత్వ నిబంధన వ్యతిరేకంగా ప్రతిభ ఇంగ్లీష్ మీడియం ప్రైవేట్ పాఠశాల

**- పట్టించుకోని మండల విద్యాశాఖ అధికారులు**

**- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు డక్క కుమార్**



**ఆంధ్ర ప్రగతి/నందికొట్కూరు మార్చి 18:**నందికొట్కూరు నియోజకవర్గం కొణిదెల గ్రామంలో ఉన్నటువంటి ప్రతిభ యూ పి ఇంగ్లీష్ మీడియం ప్రైవేట్ పాఠశాల ప్రభుత్వ నిబంధనలకు పూర్తి వ్యతిరేకంగా నిర్వహిస్తున్నారు. అదేవిధంగా ఉన్నటువంటి పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడంలో పూర్తిగా విఫలం చెందారు అని వారన్నారు . ముఖ్యంగా రేకుల షెడ్డు విద్యాసంస్థ నడప రాదని ఉన్న కూడా నడుపుతున్నారు , అదేవిదంగా అప్పర్ ప్రైమరీ నిబంధనల ప్రకారం 1 వ అంతస్తు లో పాఠశాల ఉండరాదు . కానీ ప్రతిభ విద్యా సంస్థ వారు 1 వ అంతస్థులో నడుపుతున్నారు . ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతు ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల కంటే అధికంగా వసూలు చేస్తూన్నారు . అదేవిధంగా పాఠశాలల్లోనే పాఠ్యపుస్తకాలు, పాఠశాల దుస్తులు అమ్ముతున్నారు. క్వాలిఫై టీచర్స్ లేకుండా విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్నారు . అదేవిధంగా ఎలాంటి ఫైర్ సర్టిఫికెట్, మున్సిపల్ సానిటరీ సర్టిఫికెట్, గ్రౌండ్ , నో అబ్జెక్షన్ సర్టిఫికెట్, క్వాలిఫైడ్ టీచర్స్ లేకుండా అదేవిధంగా పాఠశాల వాహనాలకు ఫిట్నెస్ సర్టిఫికెట్ మరియు వాహనాలకు భద్రత కంచ లేకుండా పాఠశాల నడుపుతున్నారు. అదేవిధంగా ముఖ్యంగా అతి చిన్న తరగతి గదులులలో విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్నరు... ప్రభుత్వ నిబంధనలను తుంగ్గాలో తొక్కుతూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న యాజమాన్యం . ప్రతిభ ఇంగ్లీష్ మీడియం ప్రైవేట్ పాఠశాల పైన వెంటనే చర్యలు తీసుకోని సీజ్ చేసి గుర్తింపు రద్దు చేయాలని అని పి డి ఎస్ యు – ఎస్ఎఫ్ఐ గా కోరుతున్నాము . లేని యెడల పెద్దయెత్తున ఉద్యమిస్తామని అని వారన్నారు. ఈ కార్యక్రమంలో లోకేష్ , , ఖాదర్ భాష, ఇంతియాజ్ భాష పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణ విధులను అప్రమత్తంగా నిర్వర్తించండి

**- నోడల్ అధికారులను ఆదేశించిన**

**జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి**



**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, మార్చి 18:** సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ వెలువడినందున ఎన్నికల నిర్వహణ విధులను అప్రమత్తంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి 16 కమిటీల నోడల్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఎన్నికల నిర్వహణపై నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైనందున నోడల్ అధికారులకు అప్పగించిన విధులను బాధ్యతాయుతంగా చేపట్టేందుకు 16 కమిటీల నోడల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పోలింగ్ విధుల నిర్వహణకు కాంట్రాక్ట్ సిబ్బంది మినహా ఇంకా ఏదేని శాఖల సిబ్బందిని గుర్తించి మంగళవారం సాయంత్రంలోగా ఇవ్వాలని జిల్లా ట్రెజరీ అధికారులను ఆదేశించారు. అలాగే రాండమైజేషన్ పద్ధతిలో విధులు నిర్వహణకు షెడ్యూల్ తయారు చేసుకోవాలన్నారు. పోలింగ్ అధికారులకు శిక్షణ ఇచ్చేందుకు ట్రైనింగ్ షెడ్యూల్ ను పక్కగా రూపొందించుకోవాలని ట్రైనింగ్ మేనేజ్మెంట్ నోడల్ అధికారిని ఆదేశించారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ లకు కేటాయించే వీడియో గ్రాఫర్లకు మంగళవారం శిక్షణ ఇవ్వాలని సూచించారు. పోలింగ్ శాతం తక్కువగా ఉన్న పోలింగ్ స్టేషన్ల పరిధిలో కారణాలు విశ్లేషించి పోలింగ్ శాంతాన్ని పెంచేందుకు ఓటర్లలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. వృద్ధ ఓటర్లు, వికలాంగ ఓటర్లు, సర్వీస్ ఓటర్లకు వర్తించే పోస్టల్ బ్యాలెట్ పత్రాలపై కూడా ట్రైనింగ్ ఇవ్వాలన్నారు. ఎన్నికల పరిశీలన నిమిత్తం వచ్చే అబ్జర్వర్లకు వసతి, లైజన్ ఆఫీసర్ల కేటాయింపుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సివిల్ సప్లైస్ డిఎంను జేసి ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం సూచించిన అన్ని అంశాలపై అప్రమత్తంగా ఉండి విధులను నిర్వహించాలని నోడల్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పద్మజ, అన్ని కమిటీల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# 10వ తరగతి పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించండి

**- జిల్లా కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు**





**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, మార్చి 18:** జిల్లాలో 10వ తరగతి పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు వెల్లడించారు. సోమవారం నంద్యాల పట్టణం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ప్రభుత్వ బాలికల పాఠశాల, రైల్వేస్టేషన్ రోడ్డులోని ఎస్పీజీ పాఠశాలలో నిర్వహిస్తున్న 10వ తరగతి పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డితో కలిసి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలు వ్రాసే విద్యార్థినీ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించామన్నారు. ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఎక్కడ పేపర్ లీకేజైనా కోడ్‌తో గుర్తించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు. పరీక్షా కేంద్రంలోకి ఎలాంటి సెల్ ఫోన్ లు అనుమతించకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వివరించారు. భవిష్యత్తులో జరిగే పరీక్షలు కూడా ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని రకాల జాగ్రత్త చర్యలు తీసుకోవాలని డీఈఓను సూచించామన్నారు. జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలను శాంతియుతంగా నిర్వహించేందుకు అవసరమైన పోలీసు బందోబస్తుతో పాటు మహిళా పోలీస్ సిబ్బందిని కూడా ఏర్పాటు చేశామన్నారు. పరీక్షా కేంద్రాల సమీపంలో 144వ సెక్షన్ తో పాటు జిరాక్స్ సెంటర్లను కూడా మూసి వేయడం జరిగిందన్నారు.

## చంద్రబాబు నాయుడు గురించి మాట్లాడే అర్హత ఎమ్మెల్సీ ఇస్సాకు భాషకు లేదు

**- నంద్యాల టిడిపి పట్టణ అధ్యక్షులు మునియార్ ఖలీల్**

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 18:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గురించి మాట్లాడే అర్హత నంద్యాల ఎమ్మెల్సీ ఇస్సాకు భాషకు లేదని నంద్యాల టిడిపి పట్టణ అధ్యక్షులు మునియార్ ఖలీల్ తెలియజేశారు. ఈ సందర్భంగా నంద్యాల పట్టణంలోని టిడిపి పార్టీ కార్యాలయంలో నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఖలీల్ మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ని చాలా అభివృద్ధి చేశారని అలాగే ముస్లింలకు ప్రత్యేక స్థానం ఇచ్చిన ఘనత చంద్రబాబు నాయుడుదే అన్నారు. ఎంతోమంది ముస్లింలకు రాజకీయంగా , ఆర్థికంగా ఆదుకున్నటువంటి పెద్ద మనసున్న వ్యక్తి చంద్రబాబు నాయుడుని వారిని విమర్శించే అర్హత ఎమ్మెల్సీ ఇస్సాకు భాషకు లేదని తెలియజేశారు ... ఎమ్మెల్సీ ఇస్సాకు భాష 2014 కు ముందు కాంగ్రెస్ లో ఉన్నారని 2014 తర్వాత తెలుగుదేశంలో పార్టీలో చేరినప్పుడు చంద్రబాబు నాయుడు గురించి మీకు తెలియదా అని ప్రశ్నించారు తర్వాత 2017 లో వైఎస్ఆర్సిపిలో చేరారని ఇలా మీరు ఇష్టం వచ్చినట్లు పార్టీలు మారుతున్నారన్నారు . ఎమ్మెల్సీ ఇస్సాకు భాష అధికారం కోసం ఎన్ని పార్టీలైనా మారుతారన్నారు. ఇంకొకసారి తెలుగుదేశం పార్టీని గానీ చంద్రబాబు నాయుడు గురించి గానీ లోకేష్ బాబు గురించి గానీ మాట్లాడితే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు . ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## చాపిరేవులలో ఖాళీ అయిన వైసిపి

**- సైకిల్ ఎక్కిన వైసీపీ నాయకులు**



**ఆంధ్ర ప్రగతి/నంద్యాల రూరల్ మార్చి 18:**నంద్యాల మండలం చాపిరేవుల గ్రామంలో వైసీపీ ఖాళీ అయిందన్నారు. ఈ సందర్భంగా చాపిరేవుల వైఎస్ఆర్సిపి నాయకులు మాజీ ఉప సర్పంచ్ బిజ్జల బాలస్వామి రెడ్డి , అతని కుమారుడు బిజ్జల శేఖర్ రెడ్డి మరియు అతని అనుచరులు మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఫరూక్ వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఫరూక్ మాట్లాడుతూ వైయస్సార్సీపి ప్రభుత్వానికి కౌన్ డౌన్ ప్రారంభం అయిందని ప్రజలు ఈ వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని చీ కొడుతున్నారని అధికారంలోకి రాకముందుకు ఎన్నో హామీలు ఇచ్చిన ఈ వైఎస్ఆర్సిపి అధికారంలోకి వచ్చిన తర్వాత 30% హామీలను కూడా నెరవేర్చలేకపోయిందన్నారు. గ్రామాలను , టౌన్ లను అభివృద్ధి చేసింది తెలుగుదేశం పార్టీ అన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలో చాపిరేవులను చాలా అభివృద్ధి చేశామని రోడ్లు , కాలువలు , మంచినీటి సౌకర్యం లాంటి పనులు ఎన్నో చేశామన్నారు. కానీ ఈ వైఎస్ఆర్సిపి చాపిరేవులలో అభివృద్ధి పనులు చెయ్యలేక చేతులెత్తేసిందన్నారు. కావున ప్రజలందరూ గమనించి 2024లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించి చంద్రబాబు నాయుడుని సీఎంగా నంద్యాల ఎమ్మెల్యేగా ఫరూక్ ని గెలిపించుకోవాలన్నారు మళ్లీ చాపిరేవులకు పూర్వవైభవం తీసుకొని వచ్చే బాధ్యత నాది అని ఫరూక్ తెలియజేశారు. చాపిరేవుల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# వైఎస్ కుటుంబంలో మళ్లీ పోటీ

**- అవినాశ్‌కు వ్యతిరేకంగా పోటీలోకి షర్మిల**
**- అన్నను టార్గెట్ చేసిన పిసిసి చీఫ్**
**- రసవత్తరం కానున్న కడప ఎన్నికలు**

**ఆంధ్ర ప్రగతి/కడప,మార్చి 18:**ఆంధ్రప్రదేశ్‌లో 2024 ఎన్నికలు తారాస్థాయిలో జరగబోతున్నాయి. గతంలో ఎప్పుడూ చూడని విధంగా ఇప్పుడు ప్రతిష్టాత్మకంగా కనిపిస్తున్నాయి. ఏకంగా అన్నపై ఇన్ని రోజులు విమర్శలు చేస్తూ వచ్చిన షర్మిల ఆయన్నే ఢీ కొట్టేందుకు సిద్ధమయ్యారు. కడప ఎంపీగా పోటీ చేస్తున్నారు. ఇది నేరుగా అన్న జగన్‌పై పోటీ కాకపోయినా ఆయన నమ్మిన బంటుగా ఉన్న అవినాష్‌ను ఢీ కొడుతున్నారు. వైఎస్ ఫ్యామిలీ ÷ట్ ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తిగా మారింది. వైఎస్ వివేక హత్య కేంద్రంగా వివాదాలు నడుస్తూనే ఉన్నాయి. ఈ కేసులో అవినాష్ పాత్ర ఉందని వైఎస్ వివేక కుమార్తె సునీతతోపాటు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు షర్మిల ఆరోపిస్తూ వస్తున్నారు. సొంత బాబాయ్ ను హత్య చేసిన అవినాష్‌కు జగన్ సహాయం చేస్తున్నారని ఆయన్ని కాపాడుతున్నారని మండిపడుతు న్నారు. వైఎస్ వివేక హత్య కేసులో అవినాష్ ప్రధాన ముద్దాయి అంటూ షర్మిల, సునీతతోపాటు ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. అలాంటి విమర్శలు పట్టించుకోని జగన్... అవినాష్‌కు కడప ఎంపీ టికెట్ మరోసారి ఇచ్చారు. ఎవరు ఎన్ని విమర్శలు చేసినా తన సపోర్ట్ పూర్తిగా అవినాష్‌కే ఉంటుందని చెప్పకనే చెప్పేశారు. వారి విమర్శలకు ఇలా సమాధానం చెప్పారు. అవినాష్ కడప ఎంపీగా వైసీపీ తరఫున పోటీ చేస్తుండటంతో అక్కడ ఆయనకు పోటీగా సునీత కానీ ఆమె తల్లి సౌభాగ్యమ్మ కానీ పోటీ చేస్తారని అంతా భావించారు. కానీ ఇప్పుడు అనూహ్యంగా షర్మిలయే అక్కడ పోటీకి దిగబోతున్నారు. నేరుగా అవినాష్‌తో ఢీ కొట్టేందుకు సిద్ధమయ్యారు. అధికారికంగా దీనిపై ఇంత వరకు సమాచారం లేకపోయినా కాంగ్రెస్ పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం కడప ఎంపీ స్థానానికి షర్మిల పేరు ఖరారు అయినట్టు తెలుస్తోంది. వైసీపీ పునాదులు రక్తం తడిసి ఉన్నాయని ఆరోపిస్తూన్న సునీత, షర్మిల ఇప్పుడు వారిపైనే పోటీ చేయడానికి సిద్ధమయ్యారు. ఇలా వైఎస్ ఫ్యామిలీ పోటీ కొత్తకాదు. గతంలో వైఎస్ వివేకానంద కూడా వైఎస్ విజయపై పోటీ చేసి ఓడిపోయారు. అప్పట్లో కాంగ్రెస్‌ను విభేదించి పార్టీ పెట్టుకున్న జగన్, విజయమ్మ తమ పదవులకు రాజీనామా చేశారు. అప్పట్లో విజయమ్మ రాజీనామాతో పులివెందులకు, జగన్ రాజీనామాతో కడప ఎంపీ స్థానానికి ఉప ఎన్నికలు వచ్చాయి. ఈ బై ఎలక్షన్‌లలో పులివెందుల నుంచి విజయమ్మకు పోటీగా వివేకానంద పోటీ చేశారు. ఆయనకు డిపాజిట్లు కూడా రాలేదు. అలాంటి పోటీ ఇప్పుడు మళ్లీ వైఎస్ ఫ్యామిలీలో కనిపిస్తోంది. వివేక హత్య కేసులో ప్రధాన నిందితుడు అవినాష్ అని ఆయన్ని జగన్ ఎందుకు కాపాడుతున్నారో అర్థం కావడంలేదని షర్మిల ఆరోపిస్తున్నారు. తండ్రిలేని సునీతకు తాను అండగా ఉంటానని... దోషులకు శిక్ష పడే వరకు విశ్రమించబోనని మొన్ననే ప్రకటించారు. అయితే షర్మిల ఎక్కడైనా అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తారని...సునీతను లేదా సౌభాగ్యమన్ను కడప పార్లమెంట్ స్థానంలో నిలబెడతారని అనుకున్నారంతా. దీనిపై వారిద్దరిని చాలా సార్లు ప్రశ్నిస్తే సమయం వచ్చినప్పుడు అన్నీ చెబుతామంటూ దాటవేశారే తప్ప సమాధానం చెప్పలేదు. ఇప్పుడు ఆ ప్రశ్నలకు సమాధానం దొరికినట్టు అయింది. పోటీలో షర్మిలయే నిలబడుతున్నట్టు ఖరారు అయింది. ప్రజలు ఎవరికి పట్టం కడతారో చూడాలి. ఓవైపు సంక్షేమ అజెండాతో వెళ్తున్న వైసీపీ అభ్యర్థి అవినాష్‌కు జనం ఓటేస్తారా? లేకుంటే వివేక హత్య కేసు నిందితుడు అవినాష్‌ను ఆయనకు సహకరిస్తున్న జగన్‌ను ఓడించాలన్న షర్మిల నినాదానికి మద్దతు ఇస్తారో జూన్ నాలుగున తేలిపోనుంది. వీళ్ల ఆరోపణలు మాత్రమే కాదు. సీబీఐ కూడా అవినాష్ పాత్రను అనుమానిస్తోంది. ఆయన్ని చాలా సార్లు విచారించింది. అరెస్టు కూడా చేసినట్టు పేర్కొంది. అరెస్టు అయిన కొన్ని గంటల్లోనే బెయిల్ కూడా వచ్చిందని వివరించింది. మొత్తానికి వివేక హత్య జరిగి ఐదేళ్లు అవుతున్నా కాక మాత్రం తగ్గలేదు. అప్పట్లో దీన్నే ప్రధాన అస్త్రంగా వాడుకొని జగన్ ప్రచారం చేశారు. ఈ కేసులో చంద్రబాబు హస్తం ఉందని జనంలోకి తీసుకెళ్లారు. కానీ ఐదేళ్లు తిరిగే సరికి సీన్ రివర్స్ అయింది. ఇప్పుడు జగన్ హస్తం ఉందంటూ సొంత ఇంటి సభ్యులే ఆరోపిస్తూ ప్రజల్లోకి వెళ్తున్నారు. ప్రజల తీర్పు ఎలా ఉంటుందో వేచి చూడక తప్పదు.

# ప్రధాని మోడీ సభలో భద్రతా వైఫల్యం

**- పోలీసులే బాధ్యత వహించాలి**
**- ఘటనపై ఇసికి ఫిర్యాదు చేస్తాం: నాదెండ్ల**



**ఆంధ్ర ప్రగతి/అమరావతి,మార్చి 18 :**ప్రధానమంత్రి నరేంద్రమోదీ చిలకలూరిపేట సభలో భద్రతా వైఫల్యానికి పోలీసులే బాధ్యత వహించాలని.. కొందరు అధికారుల తీరు చూస్తుంటే ఇది కుట్రగా కినిపిస్తోందని జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. మంగళగిరి పార్టీ కార్యాలయంలో ఆయన ఇవాళ మాట్లాడుతూ.. మోదీ సభలో పోలీసుల వైఫల్యం స్పష్టంగా కనిపించిందన్నారు. భద్రతలకు సంబంధించిన అంశాలను పోలీసుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ చిలకలూరి పేట ప్రజాగళం సభలో భద్రతా వైఫల్యానికి పోలీసులే బాధ్యత వహించాలని.. కొందరు అధికారుల తీరు చూస్తుంటే ఇది కుట్రగా కినిపిస్తోందని జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. మంగళగిరి పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మోదీ సభలో పోలీసుల వైఫల్యం స్పష్టంగా కనిపించిందన్నారు. భద్రతలకు సంబంధించిన అంశాలను పోలీసుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకో లేదన్నారు. దేశ ప్రధానమంత్రి హాజరయ్యే సభకు బ్లాంక్ పాస్‌లు ఇచ్చారని, ఎవరికి జారీ చేస్తున్నారో కనీసం వాళ్ల పేర్లు లేకుండా పాస్‌లు ఇవ్వడంపై నాదెండ్ల మనోహర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు ఎందుకింత నిర్లక్ష్యంగా వ్యవహరించారని ప్రశ్నించారు. దీనిపై సమగ్ర విచారణ జరగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సభలో భద్రతా వైఫల్యాలపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని నాదెండ్ల మనోహర్ తెలిపారు. ట్రాఫిక్ మళ్లింపులోనూ నిర్లక్ష్యంగా వ్యవహరించారని తెలిపారు. అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే భవిష్యత్తుల్లో ఇబ్బందులు పడాల్సి వస్తుందని హెచ్చరించారు. ఎన్నికల సభకు అనుమతి తీసుకున్నప్పటికీ భద్రత విషయంలో అధికారులు సరైన రీతిలో స్పందించలేదన్నారు. అధికారుల తీరుపై తమకు అనేక అనుమానాలు కలుగుతున్నాయని నాదెండ్ల మనోహర్ తెలిపారు. వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ కోసం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఎంతో కృషి చేస్తున్నారని నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. పొత్తుల విషయంలోనూ ఆయన పడిన శ్రమ రాష్ట్ర ప్రజలకు తెలుసన్నారు. కేవలం ప్రజల కోసం, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసమే పవన్ కళ్యాణ్ పరితపిస్తున్నారని చెప్పారు. పొత్తుల విషయంలో కొంతమంది జనసైనికులను తప్పుపట్టించే విధంగా సోషల్ మీడియా పోస్టులు పెడున్నారని, వీటిపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సీట్ల కంటే రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసమే పొత్తు కుదుర్చుకున్నామని తెలిపారు.

## ఎన్నికల నిబంధనుల అమల్లోకి వచ్చాయి


**- జగన్ బొమ్మలు తొలగించండి**
**- ఇసికి అచ్చన్నాయుడు లేఖ**



**ఆంధ్ర ప్రగతి/అమరావతి,మార్చి 18:** 23 వివిధ ప్రభుత్వ శాఖల వెబ్ సైట్లలో ముఖ్యమంత్రి జగన్, మంత్రుల బొమ్మలు తొలగించాలంటూ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి ఏపీ టీడీపీ చీఫ్ అచ్చెన్నాయుడు లేఖ రాశారు. కేంద్ర ఎన్నికల సంఘం మార్చి 16, మధ్యాహ్నం 3 గంటలకు ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పటి నుంచి కోడ్ అమల్లోకి వచ్చిందన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం కోడ్ అమల్లోకి వచ్చిన క్షణం నుంచి ప్రభుత్వ వెబ్ పేజీల్లో రాజకీయ పార్టీలకు చెందిన వారి ఫోటోలు ఉండరాదన్నారు. కానీ, ప్రభుత్వ వెబ్ పేజీల్లో నేటికీ ముఖ్యమంత్రి, మంత్రుల బొమ్మలు దర్శనమిస్తున్నా యన్నారు. ఈ క్రమంలో సీఎం, మంత్రులు, రాజకీయ నాయకుల చిత్రాలు తొలగించాలంటూ వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన సెక్రటీరీలకు, శాఖాధిపతులకు ఆదేశాలు జారీ చేయాలని ఎస్ఈసీకి అచ్చెన్నాయుడు విజ్ఞప్తి చేశారు.

# మూడు పార్టీల కలయిక చాలా మందికి నచ్చదు

**- ఏపీలో ఎన్డీఏ కూటమి గెలుపు ఖాయమైంది**
**- మెజార్టీల గురించే చర్చించుకుంటున్నారు**
**- జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్**



**ఆంధ్ర ప్రగతి/అమరావతి,మార్చి18:** ఏపీలో ఎన్డీఏ కూటమి గెలుపు ఖాయమైంది.. మెజార్టీల గురించే చర్చించుకుంటున్నారు అని జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు.ప్రధాని సభకు పేర్లు లేకుండా పాసులు బ్లాంకుగా ఇచ్చారు.. ప్రధాని హాజరయ్యే సభకు ఈ తరహా పాసులు జారీ చేయడం ఎప్పుడూ చూడలేదు.. ప్రధాని సభలో భద్రతా వైఫల్యంపై విచారణ జరపాలి.. ప్రధాని సభలో భద్రతా వైఫల్యంలో పోలీసుల పాత్రపై ఏపీ సీఈఓకు ఫిర్యాదు చేస్తామని ఆయన చెప్పుకొచ్చారు. నాలుగేళ్లుగా పవన్ చేసిన కృషి నిన్నటి ప్రజాగళం వేదిక మీద కన్పించింది.. ఈ మూడు పార్టీల కలయిక చాలా మందికి నచ్చదు.. మూడు పార్టీల మధ్య అపోహలు సృష్టించేందుకు చాలా మంది ప్రయత్నిస్తారు.. దుష్ప్రచారాలకు ఎవ్వరూ లొంగొద్దు.. తిప్పి కొట్టాల్సిన అవసరం ఉంది.. పొత్తుల విషయంలో కొందరికి నిరాశ ఎదురైంది అని నాదేండ్ల మనోహర్ అన్నారు.మా పార్టీ సీనియర్ నేతలను మేం కాపాడుకుంటామని నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. మేమేం ఏం చేస్తామో.. తొందరెందుకు.. ఇంకా సమయం ఉంది.. దూషణలకు మేం దూరంగా ఉంటాం.. దీని వల్ల ఏం ఉపయోగం?.. ప్రజాగళం సభ సక్సెస్ అయింది.. సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు.. వికసిత్ భారత్, వికసిత్ ఏపీ గురించి, మౌళిక సదుపాయాల కల్పన కోసం తాము చేస్తున్న కృషిని ప్రధాని వివరించారు అని ఆయన తెలిపారు. జగన్ ప్రభుత్వం తెచ్చిన రూ. 91 వేల కోట్లు ఎక్కడికి పోయాయో ఇప్పటికీ లెక్క తేలని పరిస్థితి ఉంది.. ఏపీకి నరేంద్ర మోడీ నాయకత్వం అవసరం.. సంక్షేమంతో పాటు.. అభివృద్ధి జరగాలంటే ఎన్డీఏ అవసరం ఉంది.. ఏపీ ప్రజలకు మంచి భవిష్యత్ రాబోతోంది అంటూ జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.

## ప్రశాంత వాతావరణంలో పదో తరగతి పరీక్షలు




**ఆంధ్ర ప్రగతి/మహానంది, మార్చి 18:**మహానంది మండలంలోని గాజులపల్లె గ్రామంలో క్రీస్తు జ్యోతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తిమ్మాపురం గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్, జడ్పీహెచ్ స్కూల్ లలో పదో తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సోమవారం ప్రారంభమయ్యాయి. పరీక్షా సమయానికంటే ముందే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. వారికి కేటాయించిన గదులను హాల్ టికెట్ల వారీగా నోటీస్ బోర్డుపై అంటించగా, విద్యార్థులు గుమి కూడి వేతుకులాడుకున్నారు. విద్యార్థులతో పరీక్షా కేంద్రాల వద్ద సందడి కనిపించింది.క్రీస్తు జ్యోతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ షిధిన్ శామ్యూల్ మాట్లాడుతూ... పరీక్షా కేంద్రంలో పదవ తరగతి పరీక్షలు రాసే, విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. మండలంలోని ఏర్పాటు చేసిన నాలుగు పరీక్షా కేంద్రాల్లో 687 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 627 మంది హాజరయ్యారని, 60 మంది విద్యార్థులు గైహాజరయ్యారని చీఫ్ సూపరింటెండెంట్స్ లు తెలిపారు.పరీక్షల నిర్వహణ సిబ్బంది పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించారు. ఈ పరీక్ష కేంద్రాలను నంద్యాల రూరల్ సిఐ శివకుమార్ రెడ్డి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ..పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశాని,ప్రతి పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పేర్కొన్నారు.

## ప్రజల్లో జగన్ ఓడించాలన్న కసి

**- బొప్పూడి సభే ఇందుకు నిదర్శనం: ధూళిపాళ్ల**



**ఆంధ్ర ప్రగతి/అమరావతి,మార్చి 18:**బొప్పూడి సభలో రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్న ప్రజాగ్రహం స్పష్టంగా కనిపించిందని.. వైసీపీని ఓడించాలనే కసితో ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారని టీడీపీ సీనియర్ నేత ధూళిపాళ నరేంద్ర తెలిపారు. ప్రధానమంత్రి వచ్చే సభకు భద్రతా ఏర్పాట్లు చూడాల్సిన పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. అనువైన పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేసినప్పటికీ పోలీసుల వైఫల్యం తో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయిందని నరేంద్ర తెలిపారు. స్వయంగా ప్రధానమంత్రి మోదీ పోలీసుల తీరును తప్పుపడుతూ ప్రజలకు విజ్ఞప్తులు చేయాల్సి వచ్చింద న్నారు. బాధ్యతగా వ్యవహరించాల్సిన సీనియర్ పోలీసు అధికారులు తమ విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. ప్రధాని సభలో భద్రతా వైఫల్యాలపై సీఈసీ విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని ధూళిపాళ నరేంద్ర తెలిపారు.

## గ్రూప్-1 మెయిన్స్ రద్దుపై హైకోర్టులో అప్పీల్

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాన పరీక్షలు నిర్వహించాలని ఆదేశించింది.అప్పట్లో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను ఏపీ ప్రభుత్వం, ఏపీపీఎస్సీ నిర్వహించింది. అయితే జవాబు పత్రాల ముల్యాంకనం మాన్యువల్ పద్ధతిలో రెండు సార్లు చేసి తమకి కావాల్సిన వారిని ప్రభుత్వం ఎంపిక చేసుకుని ఫలితాలు ప్రకటించిందంటూ కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. దీంతో ఈ కేసును విచారించిన హైకోర్టు ధర్మాసనం మెయిన్స్ పేపర్లను పలుమార్లు మూల్యాంకనం చట్టవిరుద్ధమని ఏపీపీఎస్సీ విడుదల చేసిన జాబితాను రద్దు చేసింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం, ఏపీపీఎస్సీ హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ అప్పీల్ చేశారు. అయితే ఈ అప్పీల్ ను హైకోర్టు అత్యవసర విచారణ కింద మంగళవారం విచారించనున్నట్లు వెల్లడించింది.167 గ్రూప్-1 పోస్టుల భర్తీకి 2018లో ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. అయితే హైకోర్టు ప్రభుత్వం విడుదల చేసిన మెయిన్స్ జాబితాను రద్దు చేసింది. దీంతో అప్పట్లో ఉద్యోగాలు పొందినవారు ఒక్కసారిగా ఆందోళ చెందారు. ఈ నోటిఫికేషన్ ద్వారా ఉద్యోగాలు పొందిన వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఇదివరకే రాష్ట్ర ప్రభుత్వం వారికి హామీ ఇచ్చింది. ఉద్యోగుల ప్రయోజనాల కోసం తాము సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పుపై అప్పీల్ కు వెళ్తామని గతంలోనే స్పష్టం చేసింది.